


...... శ్రీ పి. రామచంద్రరావు

ఆశా లతని మనస్సెందుకో కలతపడి పోయింది. ఆలోచనలు తెరలు తెరలుగా వచ్చి మనసును కలవర పెడుతున్నాయి. ఏటు నడుస్తున్నాడో తనకే తెలియదు. బహుశా బసాపుకేమో! అసలు ఈ రోజు తనెందుకు ఆఫీసరుకు ఎదురు తిరగవలసి వచ్చింది? ఈ ఒక్క రోజేగా తను లేటుగా వెళ్ళింది. అంత మాత్రానికేనా ఆ నరరూప రాక్షసుని కంత ఆగ్రహం. ఇంతకీ అది తన ప్రారబ్ధం రోజులు తిరగబడి. నిర్ణయించిన కాలానికంటె ఎక్కువ శ్రమ పడితే చిరునవ్వు నవ్వి, వూరుకున్నాడే ఆ ఆఫీసరు! ఈ ఒక్క రోజు ఆలస్యమయితే అంత ఆగ్రాటమా? మానవుడన్న తరువాత ఒడు దుడుకులు సామాన్యమేనన్న సంగతి తెలియదా వాడికి. ఏదో వస్తున్న నాలుగు రాళ్ళతో లేనిపా దనిపించుకోకుండా నలుగురిలో గౌరవంగా బ్రతుకుతున్నానే! ఈ రోజు యింత కఠిన శిక్ష ఎందుకు? నేడో రేపో అన్నట్టున్న ముసలి తల్లిని, ముద్దు చెల్లెలిని, అగ్నిసాక్షిగా కట్టు కున్న భార్యను పోషించే దెలా?

ఇలాంటి చిక్కు సమస్యలతో విచార పూరితమైన ఆలోచనలతో వేడెక్కిపోయింది అతని బుఱ్ఱ. నిన్నటివఱకు ఆ బుఱ్ఱ ఆఫీసు వ్యవహారాలలో మునిగి తేలింది. ఈ రోజు వాటితో తనకు సంబంధం శూన్యం. ఇంతలోకి బస్సు స్టాండ్ చేరాడు. ప్రతిరోజూ అక్కడే బస్సు ఎక్కడం, దిగడం అతనికి పరిపాటి! కాని ఈ రోజు అందులో ఒక ప్రత్యేకత. బహుశా యికమీద మళ్ళీ అచ్చట బస్సెక్క డేమో!

బస్సు వచ్చింది. ఎక్కాడు ఎక్కాడే కాని అతని మనస్సతనిలో లేదు. శరవేగంతో ముందుకు సాగుతూంది ఆ బస్సు. దాని వేగాన్ని అధిగమించినవి అతని ఆలోచనలు. రకరకాల మనుష్యులు రకరకాల ఆలోచనలు. తనతో ప్రయాణిస్తున్నవారిలో తనలాటివా రెందరో? తన ఆఫీసర్లలాటివా రెందరో? పాప పంకిలమైన ఈ ప్రపంచంలో నిలువలేక పారి పోతున్నదా అన్నట్టున్నదా బస్సు గమనం. మానవుడు జీవితంలో ఎన్నో కష్టాలను ఎదు ర్కొంటాడు. ఆ సమయంలో అతని సాఫీ జీవితం నిలిచిపోతుంది. అలాగే ఎన్నోసార్లు ఆగుతూ తిరిగి సాగుతూ వుంది ఆ బస్సు. అతనికీ రోజు అన్నీ క్రొత్తే! ప్రతిదానిలో ఒక ప్రత్యేకత. తన తల్లిని భార్యను, చెల్లెలిని ఎలా పోషించాలి? ఇకపై తన బాధ్యత తాను నిర్వ హించడ మెలా? తిరిగి ఆ ఆఫీసరును క్షమాపణ కోరదామా? అనుకొన్నాడు. కాని అతని అహం దెబ్బ తిన్నది, ఆ ఆఫీసరు నాశనం తన కళ్ళారా చూడాలి.

ఈ ఆలోచనలతో మునిగిన అతనిని "టిక్కెట్ సార్" అన్న కఠోర కంఠం మేల్కొలి పింది. ప్రశ్నార్థకంగా టిక్కెట్ అడగడానికి వచ్చి నతనివైపు చూశాడు ఏది? యిందాక తన చేతిలోని టిక్కెట్ ఏది? బాగా జ్ఞాపకం తను టిక్కెట్టు కొన్నాడు, బహుశా దానిని తన ఆలోచనలలో నలిపి పారవేసి వుంటాడు. 'పారవేశాను' అని సమాధాన మిచ్చాడు. "అవునండి పారవేస్తారు ఎందుకు పారవెయ్యరు? ఈ రోజులలో చదువుకున్నవారికి టిక్కెట్టు కొనడమే బరువు. చదివి ఏమి లాభం? తమ బాధ్యతలు తమకే తెలియవు." అన్నాడు టిక్కెట్ కలెక్టరు. ఆ మాటలు అతనిని మరింత కలవర పెట్టాయి. గోరుచుట్టు మీద రోకలి పోటా? ఏమంటానికీ వీలులేదు. కారణం? ఎదురుగా తాటికాయలంత అక్షరా లలో "అడిగినప్పుడు టిక్కెట్టు చూప వలయును." అని వ్రాసివుండాయి. నిజమే! తను పేరుకు గ్రేడ్యుయేటు, అయినంత మాత్రాన ఏమి లాభం. వెధవ టిక్కెట్ కలెక్టరు వద్ద మాట పడా ల్సొచ్చింది. అవును, వీడు అతడే తనకంటె గొప్ప. తనో నిరుద్యోగి. ఈ విశాల భారతంలో అదే పెద్ద సమస్య.

బస్సు తన విధిని తాను నిర్వహిస్తూవుంది. ఇంతలో యిద్దరు పెద్దమనుష్యులు తన ప్రక్కనే కూర్చున్నారు. వారి వస్త్రధారణను బట్టి వారు హోదాలో వున్న వారని తెలుస్తూనే వుంది. అతని ఆలోచనలు వారిపైకి మరలినవి. వీరు ఆఫీసర్లేనేమో! తనలాటి వారి కంఠాలు కోసిన పుణ్యాత్ములేమో! ఇంతలోకి యిందాక తనను నానా మాటలన్న టికెట్ కలెక్టరు వారిని సమీపించాడు వినయంగా నమస్కరించి "టిక్కెట్టు కొన్నారా వాటి వి ల్చియ్యండి. ఋబ్బు పావను యిస్తాను మీరు టిక్కెట్టు కొనాలా? బలే వారండి" అన్నాడు

ఇదా యితని బాధ్యత? ఒకరి క్రింద జీతానికి పనిచేస్తూ తనధైనట్టు యింకొకరికి ఫ్రీ పాసు లివ్వడమా? ఇంతకీతం తనకు బాధ్యత తెలియదన్న అతను యిప్పుడు తన బాధ్యత నిర్వహిస్తున్నాడా? అనుకున్నా డాతడు. ఇంతలో అతడు తన గమ్యస్థానం చేరుకున్నాడు. బరువెక్కిన తలతో బస్సు దిగాడు. ఎదురుగా వున్న హోటలునుండి 'ఇటుపై నా గతేమి, లేదా యిక సుఖమే యీ జగానా?' అన్న పాట గుసగుసలతో తియ్యగా అతనికి బరువుగా వినపడింది.


తెల్ల వెంట్రుకలను పోగొట్టును

(గవర్నమెంటు రిజిస్టర్డు)

రంగులనుచూచి మోసపోవద్దు. అది బూట్కా లీకము. మా సువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సంగుల వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0. 3 సీసాలు రు. 9-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 7/- లు. 3 సీసాలు రు 18/- లు.

BEHAR LABORATORIES
(58) P.O. Rajdhanwar (H. Bagh)